## వైస్‌చైర్మన్‌ను సన్మానించిన సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణు

**పెద్దేముల్, జూన్ 18, ప్రభాతవార్త:** కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్‌గా నియమితులైన ఎస్.నారాయన్‌రెడ్డిని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సొసైటి సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తు మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఎస్.నారాయన్‌రెడ్డిని సన్మానించిన వారిలో సొసైటి డైరెక్టర్లు కోహీర్ రవిశంకర్, యాలటి వెంకటయ్య,మేనేజర్ మురళిగౌడ్, సిబ్బంది ప్రవీన్, పెంటప్ప తదితరులు ఉన్నారు. అనంతరం యంపిటిసి వై.శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ మోహిద్, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు మైపూస్‌తో పాటు మంబాపూర్ ముస్లీం వెల్ఫేర్ సభ్యులు మౌలానా, అక్రమ్, సిరాజ్, సోఫిక్, ఇజాజ్ తదితరులు నారాయన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.


వైస్‌చైర్మెన్‌ను సన్మానిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

## కిడ్నీ రోగికి ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్, జూన్ 18, ప్రభాతవార్త:** అనారోగ్యంతో చికిత్స చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు నిరంతరం సహకారం అందిస్తున్నామని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై.సుందర్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో డయాలసిస్ బాధితుడికి రూ.15 వేల చెక్కును అందజేశారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన గ్యార సోమయ్యకు రెండు కిడ్నీలు చెడిపోయి ఉప్పల్‌లోని టీఎక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 2 కిడ్నీలు పాడై జీవితకాలం డయాలసిస్ చేసుకోవాల్సి ఉందని, అతని తక్షణ అవసరాల నిమిత్తం తమ ట్రస్ట్ ద్వారా రూ.15 వేల ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంస్థలో సభ్యులై నిరుపేదలను ఆదుకోవడానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సోమయ్య, ఐలయ్య, అలపాటి మల్లికార్జున్‌రావు, అలా వ్ర వీరారెడ్డి, వరికుప్పల లింగస్వామి, జంపాల రమేశ్, దేవేందర్, బంగారు బాబు, వి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


బాధితునికి చెక్కు అందజేస్తున్న సన్‌రైజ్‌ట్రస్ట్ సభ్యులు


జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

## జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :** జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జాబ్‌మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఈ మేళా నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించనున్న జాబ్‌మేళాలో నియోజకవర్గంలోని దాదాపు 5వేల మంది యువకులకు ఉపాధి కల్పించనున్నట్లు సూచించారు. నిరుద్యోగ యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు పొందాలన్నారు. కార్యక్రమంలో డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,సీనియర్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబ సమేతంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి...**

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ తల్లిని మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బోనం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జాతరకు వచ్చిన భక్తులతో మంత్రి ముచ్చటించారు.అందరితో కరచలనం చేస్తూ సందడి చేశారు.జాతరకు వచ్చిన పిల్లల్ని ఎత్తుకుని బుజ్జగించారు.

## 'నులిపురుగుల నిర్మూలన'ను విజయవంతం చేయాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్**



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 18 ప్రభాతవార్త:** జిల్లాలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, వివిధ మండలాల వైద్యాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జూన్ 20వ తేదీన అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో, మదర్సాలు, పాలిటెక్నికల్ కళాశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు మొదలగు అన్ని విద్యాసంస్థల్లో అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1-19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత పిల్లలందరికీ మాత్రలు వేయాలని, 1-2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2-3 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర, 3-19 సంవత్సరాల పిల్లలందరికీ ఒక మాత్ర నలిమి చప్పరించాలని తెలిపారు. జూన్ 27, 2024 రోజున మిగిలిపోయిన పిల్లలందరికీ ఎమ్‌వోపీ-యూపీ రౌండ్ రోజున ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మాధురి, డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ అనిలా, డాక్టర్ నవీన్, సహ జిల్లా మలేరియా అధికారి విజయేందర్, డీపీహెచ్ఎన్‌వో లిల్లీగ్రేస్ పాల్గొన్నారు.

**వార్త ప్రభావం**

## అక్రమణకు గురైన శిఖం భూములను పరిశీలించిన అధికారులు

**హత్నూర, జూన్ 18 ప్రభాతవార్త:** వార్త దినపత్రికలో ఈనెల 17వతేదీన ప్రచురితమైన శిఖం భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు అనే శీర్షికతో వార్త దినపత్రికలో కథనం ప్రచురితం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన ఇరిగేషన్ డిప్యూటీ ఇఈ రవికుమార్, ఎఈ. వైష్ణవిలు మంగళవారం హత్నూర మడల పరిధిలోని హత్నూర, బ్రాహ్మణగుడేం, గ్రామాల పరిధిలోని అయ్యవారి చెరువు, పాలమ్ చెరువు, నక్కల కుంట, గుర్మాస్‌కుంట, గుంటలలోని శిఖం భూములను పరిశీలించారు. ఎఫ్‌టీఎల్‌న పరిధిలో అక్రమించి చదును చేసిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ.ఇ. వైష్ణవి మాట్లాడుతూ హత్నూర బ్రాహ్మణ గుడేం గ్రామాలలో అక్రమణకు గురైన కుంటల శిఖంలను సర్వే చేయాలని హత్నూర తహాశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చామని అన్నారు. తదపరి చర్యల కొరకు పై అధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. డీఈ., ఎ.ఈలతో పాటు పంచాయతీ కార్యదర్శి రఘువీర్, లాస్కర్ రవి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


ఆక్రమణకు గురైన శిఖం భూమిని పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

## హైకోర్టు రహదారిలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**చార్మినార్,జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర హైకోర్టు రహదారి నిత్యం వాహనాలతో ఎంతో రద్దీగా ఉంటుంది.ఘాన్సీ బజార్,పురానాపూల్,బేగం బజార్,హుస్సే నీఆలం,దూద్‌బౌలితో పాటు పలు ప్రాంతాలకు వేలాది మంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు.అదే విధంగా ప్రభుత్వ సిటీ కళాశాలకు వందలాది మంది విద్యార్థులు చదువుకోటానికి ఈ రహదారి మీదుగా వెళుతుంటారు.రాష్ట్ర హైకోర్టుకు ప్రతీ రోజు ఎంతో మంది ప్రజలు వస్తుంటారు.కాగా రాష్ట్ర హైకోర్టు రహదారిలో పోస్టాఫీస్ ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె సౌకర్యం లేనందున ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు.చార్మినార్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పలు మార్లు వినతి చేసినప్పటికి పట్టించుకోవటంలేదని స్థానికులు వాపోతున్నారు.విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు ఆనుకుని పోస్టాఫీస్ ఉండటంతో ప్రజలు పోస్టాఫీస్‌కు వస్తున్న సమయంలో తీవ్ర అసౌకర్యానికి లో నవుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావటంతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రక్క నుంచి వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో నానా అవస్థలుపడుతున్నారు.


హైకోర్టు రహదారిలో ప్రమాదకరంగా మారిన కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

రాత్రి వేళల్లో చీకటిలో ట్రాన్స్ ఫార్మర్ ప్రక్క నుంచి నడిచి వెళ్లాలంటనే పాదచారులు సందేహిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలు నుంచి హైకోర్టు రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు చార్మినార్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరుకు మొరపెట్టుకున్నప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయిందని ఘాన్సీ బజార్‌కు చెందిన పలువురు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాష్ట్ర హైకోర్టు రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇరు వర్గాలకు జరిగిన గొడవలు అదుపులోకి...

**మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 18 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో ఇరువర్గాలకు జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని, గొడవలకు కారణమైన ఒక వర్గానికి చెందిన 16 మందిని, మరోవర్గానికి చెందిన 11 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ రెండువర్గాల మధ్య జరిగిన గొడవల కారణంగా ఇతర జిల్లాల నుంచి పోలీస్ ఫోర్స్ తెప్పించి అంతా అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు. సోషల్ మీడియా వేదిక అనగా వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ మొదలైన వాటి ద్వారా వచ్చే ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో కానీ మరే ఇతర రకంగా గొడవలు పెట్టాలనుకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు ఉం టాయని, సోషల్ మీడియాపై నిఘా నడుస్తుందని, గొడవలకు కారణమైన ఎవరిని వదలమని హెచ్చరిం చారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని, అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని, అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులుపెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసినా, షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని అన్నారు. గొడవలకు సంబంధించి అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పాను. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతుందని, గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని అన్నారు.



రోడ్డుపై ప్లకార్డులు పట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ధనగ్న ప్రదర్శన

**చేర్యాల, జూన్ 18, ప్రభాతవార్త :** నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. మంగళవారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆముదాల రంజిత్‌రెడ్డి, దాసరి ప్రశాంత్‌లతో పాటు మండల విద్యార్థి నాయకులతో కలిసి రోడ్డుపై ప్లకార్డులు పట్టుకుని అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ నీట్ లీకేజి పైన సుప్రీం కోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని,బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్‌టిఏను రద్దుచేసి నీట్ నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలన్నారు. కార్యక్రమం లో సుద్దాల భాస్కర్, తాడూరి భరత్, మధు,

## అశ వర్కర్స్‌కు ప్రతి నెల వేతనాలు చెల్లించాలి

**సిద్దిపేట రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:** అశ వర్కర్స్‌కు న్యాయం చేయడంతో పాటు ప్రతి నెల జాప్యం లేకుండా వేతనాలు చెల్లించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అశ వర్కర్స్‌కు నెల నెల జీతాలు సరిగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అశ వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. అశ వర్కర్లకు వెంటనే నెల నెల వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కట్ట భాగ్యలక్ష్మి, సుమతి, కళావతి, కుంకుమ రాణి, నర్సమ్మ, నాగజ్యోతి, వినోద, మమత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల ధర్నా

**ములుగు, జూన్ 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం మెడికల్ కళాశాలలో ఇబ్బందులకు గురిచేస్తున్న అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తృతీయ సంవత్సరం విద్యార్థులు మంగళవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆర్‌విఎం కళాశాల గేట్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆర్‌విఎం కళాశాల సీఈఓ శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన అధ్యాపకులపై చర్యలు తీసుకుంటామని, మరోసారి ఇలా జరుగకుండా చూస్తానని విద్యార్థులకు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు.

## నిషేధిక ఆల్ఫాజోలం డ్రగ్ తయారీ కేంద్రంపై దాడులు

- రూ.1 కోటి విలువగల 2.6 కిలోల ఆల్ఫాజోలం, 30 కిలోల అల్ఫాజోలం తయారీ ముడి పదార్థాలు సీజ్
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**గుమ్మడిదల, జూన్ 18 ప్రభాతవార్త:** నిషేధిక ఆల్ఫాజోలం డ్రగ్ తయారీ కేంద్రంపై టీజీ న్యాబ్, సంగారెడ్డి పోలీసుల సంయుక్త దాడులు నిర్వహించారు. మంసుమారు రూ.1 కోటి విలువ గల 2.6 కిలోల ఆల్ఫాజోలం, 30 కిలోల అల్ఫాజోలం తయారీ ముడి పదార్థాలు సీజ్ చేశారు. మంగళవారం టీజీ న్యాబ్, సంగారెడ్డి జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భాగంగా గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్తపల్లి గ్రామ శివార్లలో సర్వేనెం.174/28లో నిషేధిక అల్ఫాజోలం తయారీ కేంద్రం నుంచి సుమారు కోటిరూపాయల విలువగల ఆల్ఫాజోలం, ఆల్ఫాజోలం తయారీ ముడి పదార్థాలు, అందుకు ఉపయోగించిన యంత్రాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రమేష్ మాట్లాడుతూ నిందితులు గోసుకొండ అంజిరెడ్డి, ప్రభాకర్‌గౌడ్, సాయికుమార్ గౌడ్ అనంతారం, గుమ్మడిదల మండలం, క్యాసారం రాకేష్ అనే నలుగురు వ్యక్తులు కలిసి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో గల వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని అందులో కోళ్ల ఫారం నడుపుతూ అందులో గుట్టుచప్పుడు కాకుండా అంజిరెడ్డి బాలనగర్‌లో ఆల్ఫాజోలం తయారీకి కావలసిన ముడి పదార్థాలను కొనుక్కొని కెమిస్ట్ అయినటువంటి క్యాసారం రాకుష్ సహాయంతో ఆల్ఫాజోలం తయారు చేయగా, ప్రభాకర్‌గౌడ్ ఆల్ఫాజోలంను లోకల్ కల్లు దుకాణాలలో అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని వివరించారు. సుమారు 2.6 కిలోల ఆల్ఫాజోలం, సుమారు 20 కిలోల స్టేజ్-1, ఇంటర్మీడియట్ ఉత్పత్తి, సుమారు 10


ఆల్ఫాజోలం డ్రగ్ తయారీ కేంద్రంలో పోలీసుల దాడుల దృశ్యం

కిలోల స్టేజ్-2 ఇంటర్మీడియట్ ఉత్పత్తి, 7 డ్రమ్ముల మిశ్రమ ద్రావణం, 1 బ్యాగ్ హెక్సామిథైల్ ఎనిటెటమైన్ (25 కిలోలు), 1 బ్యాగ్ హెక్సామిథైల్ ఎనిటెటమైన్ (10 కిలోలు), 2 డ్రమ్స్ ఎసిటిక్ యాసిడ్, 1 డ్రమ్ అమోనియం కార్బోనేట్, 2 డ్రమ్స్ ఫాస్పరస్ పెంటాసల్ఫైడ్ (90 కిలోలు), 2 చిన్న డ్రమ్ముల ఫాస్పరస్ పెంటాసల్ఫైడ్ (1/2 కిలో), ఫామ్ నూనె, ఈవోసీ రసాయనాలు, 1 కిలో రా మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఆల్ఫాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదని, అనేక మంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వివిధ రకాల నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం జరుగుతుందన్నారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డు పడుతున్నాయని, యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆల్ఫాజోలం అత్యంత ప్రమాదకరమైన మాదకద్రవ్యం అని, ఆల్ఫాజోలం తయారీలో బెంజిల్, సైనెడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు ఉపయోగిస్తామన్నారు. ఆల్ఫాజోలం కలిపిన కల్లు తాగే వ్యక్తులు దానికి బానిసలై కిడ్నీ, కాలేయం, ఊరితిత్తుల సమస్యలతో తీవ్ర అనారోగ్యం పాలై చనిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఆల్ఫాజోలంవంటి మత్తుపదార్థాల తయారీ నిర్మూలనకై టీజీ న్యాబ్, జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సంవత్సర కాలం నుండి 5 అల్ఫాజోలం తయారీ కేంద్రాలను న్నారం, చర్లపల్లి, విజయవాడ, ఫసల్వాది, గుమ్మడిదలలలో గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలు పరిసర ప్రాంతాల్లో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ రూపేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ సుధీర్ కుమార్, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త :** చెట్ల కొమ్మలు తొలగించడం కోసం ఈ రోజు కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నామని హిమాయత్ సాగర్ ఏఇ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.గంటల నుంచి 11.గంటల మధ్య డిఫెన్స్ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ ఫీడర్స్ పరిధుల్లోని సాయిబాబా కాలనీ, ట్రంప్ విల్లాస్, రాంకీ, డిఫెన్స్ కాలనీ, ఆర్.వి. నిర్మన్, ఎల్.వి.ప్రసాద్, దర్గా, నమఃవిల్లాస్, ఇందూర్ విల్లాస్ ప్రాంతాలలో కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు గాను కరెంటు కోత విధిస్తున్నామని, ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

## కూతురితో సహా తల్లి అదృశ్యం

**ముషీరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కూతురితో సహా ఒక గృహిణి ఇంటి నుండి కనిపించకుండా వెళ్లిపోయిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కవాడిగూడలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం దేవేందర్ (35), ప్రసన్న (30) పదహారు సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి అంకిత్ (13), వైష్ణవి (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లి అయిన నాటి నుండి భార్యాభర్తలు ఇరువురూ తరచుగా గొడవలు పడుతూ ఉండేవారు. దేవేందర్ మద్యం సేవించే అలవాటు ఉండగా, ప్రసన్న కూడా కల్లు తాగుతూ ఉండేది. ఈనెల 8వ తేదీ వారి పక్కింటి మహిళ నుండి ప్రసన్న కొంత డబ్బు అప్పు తీసుకోవటంతో వారి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఈనెల 15 వతేదీ దేవేందర్ మద్యం సేవించి నిద్రిస్తుండగా ప్రసన్న కూతురు వైష్ణవిని తీసుకుని ఇంటి నుండి వెళ్లి పోయింది. దేవేందర్ నిద్ర లేచి భార్యా, పిల్ల కోసం గాలించగా వారి ఆచూకీ దొరకలేదు. బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాలలో ప్రసన్న, వైష్ణవిల ఆచూకీ కోసం వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవటంతో మంగళవారం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గత కొంత కాలంగా ప్రసన్న ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని, తన భార్య, కూతురు అదృశ్యం అవటంపై విచారణ జరిపి, వారి ఆచూకీ కనుగొనాలని దేవేందర్ పోలీసులను కోరాడు. దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు.

## బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థికి సన్మానం


విద్యార్థి చరణ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయబృందం

**ఆమనగల్లు, జూన్18, ప్రభాతవార్త:** పదవతరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక గ్రేడు సాధించిన విద్యార్థి బాణావత్ చరణ్ బాసరలోని ప్రతిష్టాత్మకమైన ట్రిబుల్ ఐటీ కళాశాలలో అడ్మిషన్ పొందాడు. ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల్లో చదివిన బాణావత్ చరణ్ గత విద్యాసంవత్సరం పదవతరగతి వార్షిక పరీక్షల్లో గ్రేడ్ 9.8 సాధించాడు. దీంతో ఆవిద్యార్థికి ఉచితంగా బాసర ట్రిబుల్ ఐటీలో కళాశాల్లో ప్రభుత్వం సీటు కేటాయించింది. దీంతో హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం ప్రధానోపాధ్యాయుడు పాండు ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో చరణ్‌కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి అభినందించారు. అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఉపాధ్యాయ బృందం సూచించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం దూసకంటి శ్రీధర్, సీఆర్‌పీ కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించే దానగుణం...ఎల్లప్పుడూ పరిమళిస్తుంది

**-పిడుగు పాటుకు నష్టపోయిన బాధితుడికి చేయూత**


బాధిత కుటుంబీకులకు ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నేత నవీన్ కుమార్ గౌడ్

**నందిగామ జూన్18,ప్రభాతవార్త :** స్పందించే దానగుణం... ఎల్ల ప్పుడూ పరిమళిస్తుంది...నందిగామ మండలం మామిడిపల్లిలో గత 15 రోజుల క్రితం బోద్ధ శంకరయ్యకు చెందిన రెండు మేకలు ఆరు గొర్రెలు పిడుగుపాటుకు మృత్యువాత పడ్డాయి.గొర్రెల మేకల పోషణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శంకరయ్యకు మూగజీవాల మృతితో దిక్కుతోచని స్థితిలో పడ్డాడు.శంకరయ్య దినస్థితిని చూసి పరిమళించిన మానవత్వంతో కాంగ్రెస్ యువనేత ,జిన్నుగుంట్ల నవీన్ కుమార్ గౌడ్ మంగళవారం బాధిత కుటుంబా నికి రూ.10వేలు ఆర్థిక సాయం చేసి భరోసా ఇచ్చారు.ఆపదలో స మయంలో అపన్న హస్తం ఇచ్చిన జిన్నుకుంట్ల నవీన్ కుమార్ గౌడ్‌కు బాధిత కుటుంబీకులు ,గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి సత్కారం

**సిద్దిపేట రూరల్, జూన్ 18, ప్రభాతవార్త :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్‌ని జిల్లా బిజెవైఎం అధ్యక్షులు దినేష్ మంగళవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బండి సంజయ్‌కి చోటు దక్కడం సంతోషంగా ఉందని దినేష్ తెలిపారు.

## అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రి సీజ్

**హత్నూరా, జూన్ 18 ప్రభాతవార్త:** హత్నూరా మండలం చింతల్ చెరువు గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రిని రవీందర్ ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు జిల్లా వైదాన్యధికారి గాయత్రీదేవి తెలిపారు. మంగళవారం గ్రామంలోని క్లినిక్‌కు సందర్శించగా ఎనిమిది బేడ్లు వేసి వైద్యం చేస్తున్నట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. డిస్‌పోజన్ చిరంజీలను వేడి చేసి వాడుతూ వాటితో నిడిల్ మాత్రమే మారుస్తూ ప్రజల ఆరోగ్యలతో ఆటలాడుకుంటున్నారని అధికారులు గుర్తించారు. అలాగే బయో మెడికల్ వేస్తూ మొత్తం సంచుల్లో నింపి అట్టి మూటాలను ఆసుపత్రి ఆవరణ మెట్లమీద ఉంచి రోగాల వ్యాప్తికి కారణమవుతున్నారని జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు. ఆసుపత్రికి అనుసందానం మెడికల్ షాపును నడుపుతూ అందులో పదవ తరగతి చదివిన అమ్మాయితో మందులు విక్రయాలు చేయడంతో గుర్తించినట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. మెడికల్ షాపును కూడా సీజ్ చేసినట్లు వైద్యాధికారిణి గాయత్రీ దేవి తెలిపారు. జిల్లాలో ఎవరైన ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిలకు మించి బేడ్లు వేసి వైద్యం చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## నాలాస్లాబ్ పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



మహేంద్రహిల్స్ ఎసీఎస్ నగర్ సరిహద్దుల్లో ఉన్న నాలా పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి, కంటోన్మెంట్ బోర్డు సరిహద్దుల్లోని మహేంద్రహిల్స్, అడ్డగుట్ట, ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ సరిహద్దుల్లో ఉన్ననాలా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ కంటోన్మెంట్ ఇంజనీర్లకు సూచించారు. మంగళవారం ఆయన ఎసీఎస్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన నాలా స్లాబ్ పనులను ఆయన పర్యవేక్షించారు. రూ.45 లక్షల వ్యయంతో చేపడుతున్న నిర్మాణం పనుల్లో రెండు నెలల నుంచి పనులు నిలిచి పోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కొంచెం పనికి రూ.45 లక్షల నిధులు మంజూరు కావడంపై పునరాలోచించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసీఎస్ నగర్ బస్తీ నాయకులు పెండెం మనోహర్, కొండయ్య, కోటేశ్వర్ రావ్, పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారత భవనాలకు స్థలాలు కెటాయించాలి : శ్రీగణేష్**

కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు ప్రజల అవసరాలకు కెటాయించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్‌లోని వివిధ మండలాల తహశీల్దార్‌లతో ఆయన సమావేశమైయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్‌లు పద్మ సుందరి (మారేడ్‌పల్లి), అశోక్ (తిరుమలగిరి), పాండు నాయక్ (సికింద్రాబాద్), ఢీటీ పృధ్వీ, ఎం.ఆర్.ఐ. మల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : ఈటల రాజేందర్**

**కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ మహేంద్రహిల్స్‌లోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ్, సతీష్, కొంతం నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించిన ఈటెల రాజేందర్‌కు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఆలయం వార్షికోత్సవ వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

**దుండిగల్, జూన్ 18 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని శ్రీకాశి విశ్వేశ్వర, శ్రీరేణుకాఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా స్థానికులు అమ్మవారికి బోనాలను సమర్పించి జాతరను వైభవంగా జరుపుకున్నారు. ఆలయం వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే వివేకానంద్ స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాలను సమర్పించి జాతరలను నిర్వహించుకోవడం తెలంగాణ సాంప్రదాయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రభుత్వ భూమిని కాపాడండి : డివిజన్ ప్రెసిడెంట్ గణేష్**

**జగద్గిరిగుట్ట, జూన్ 18, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో బాలక్రిష్ణ అనే వ్యక్తి సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువు, మిగితా స్థలాలను కబ్జా చేసుకుని సుమారు 500 కోట్ల ప్రభుత్వ స్థలాన్ని పేద ప్రజలకు ఎలాంటి అనుమతి లేకుండా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడని ఇట్టి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మంత్రి పి.శ్రీనివాస్‌రెడ్డిని డివిజన్ ప్రెసిడెంట్ గణేష్ కోరారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వంలో రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ శాఖల క్యాబినెట్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గణేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్, కోశాధికారి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, వేణు పాల్గొన్నారు.

## నూతన వంగడాలు విడుదల

**అత్తాపూర్ జూన్18, ప్రభాతవార్త :**

సెంట్రల్ వెరైటల్ రిలీజ్ కమిటీ, రాష్ట్రస్థాయి వెరైటల్ రిలీజ్ కమిటీల ఆమోదంతో ప్రొఫెసర్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వివిధ పంటలలో నూతన వంగడాలను విడుదల చేసింది. వరి , మొక్కజోన్న, రాగి , సజ్జ , జోన్న పంటలలో మొత్తం ఎనిమిది రకాలను విడుదల చేసినట్లు ఉపకులపతి ఎం.రఘునందన్ రావు, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి వెల్లడించారు. వరిలో రాష్ట్రస్థాయి వెరైటల్ రిలీజ్ కమిటీ ఆమోదంతో రెండు రకాలు, సెంట్రల్ వెరైటల్ రిలీజింగ్ కమిటీ ఆమోదంతో మరో రెండు రకాలను విడుదల చేశారు. అలాగే రాష్ట్ర స్థాయి వెరైటల్ రిలీజ్ కమిటీ ఆమోదంతో జోన్న, రాగి సజ్జ పంటలలో ఒక్కోక్కటి చొప్పున అలాగే సెంట్రల్ వెరైటల్ కమిటీ ఆమోదంతో మొక్కజోన్నలో ఒక రకాన్ని విడుదల చేసినట్లు వివరించారు.

**కొదండరామ్‌ను కలిసిన నాన్‌గెజిటెడ్ కేంద్ర నూతన సంఘం**

**అఫ్జల్‌గంజ్, జూన్18 ప్రభాతవార్త:**

తెలంగాణ నాన్‌గెజిటెడ్ కేంద్ర సంఘం నూతన అధ్యక్షులుగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీలు మంగళవారం తెలంగాణ జనసమితి అధ్యక్షులు కొదండరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా ప్రొఫెసర్ కొదండ రామ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో నాలుగవ తరగతి అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, కేంద్రసంఘం నాయకులు9చంద్రశేఖర్, బి.శంకర్, ఆర్టిఏ అధ్యక్షులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేకు సన్మానం**

**బేగంబజార్, జూన్ 18ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఎస్.ఎం ముజీబ్‌హుస్సేనీ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో భారీ పూదినమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, బాస్కర్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

**సిసి కెమెరా స్తంభాన్ని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు**

**అత్తాపూర్ జూన్18, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఆరంఘర్ చౌరస్తా వద్ద మంగళవారం పెను ప్రమాదం తప్పింది. అతివేగంగా వచ్చిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు రోడ్డుపై మధ్యలోని డివైడర్‌పై ఉన్న సిసి కెమెరా స్తంభాన్ని ఢీకొట్టి ఆగిపోయింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా తెలంగాణ 10సంవత్సరాల ప్రజాపండుగ

-కనువిందుగా నా తెలంగాణ కోటి రతనాల వీణ కళాప్రదర్శనలు



గురువులను సత్కరిస్తున్న దైవజ్ఞశర్మ, నల్లగిరి, ఆర్.ఎస్.కుమార్ అతితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 18 ప్రభాతవార్త :** నటరాజ అకాడమీ, మనం ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 9 నుండి రాత్రి 9 గంటల వరకు తెలంగాణ రాష్ట్రమేర్పడిన 10 సంవత్సరాల ప్రజా పండుగను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో నా తెలంగాణ కోటి రతనాల వీణ శీర్షికన తెలంగాణ వీధి నాటకాలు; తెలంగాణ గీతాలాపన; తెలంగాణ దప్పుల సవ్వడి; తెలంగాణ సంప్రదాయ నృత్యమాలిక; తెలంగాణ జానపద ఉత్సవాలు కనువిందుచేస్తూ అంబరాన్నంటి హాజరైన అశేష ప్రేక్షకులను ఉర్రూతలూగించి తన్మయుల్ని చేశారు. వందలాదిమంది కళాకారులు ఆధ్యాత్మిక కీర్తనలతో పాటు వివిధ అంశాలతో 12 గంటలపాటు నిర్విరామంగా జరిగిన నృత్యప్రదర్శనల్లో కళాకారులు తమ ప్రతిభను ఆనందోత్సాహాలను ప్రదర్శించి అందరి ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, మనం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆర్.ఎస్.కుమార్, నటరాజ అకాడమీ నల్లగిరి తదితరులు ప్రముఖ సమాజ సేవకురాలు ఎం.ఆమని మలుగును ఘనంగా సత్కరించి స్వర్ణకంకణ దారణ కావించారు. అనంతరం నేటి వివిధ ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల గురువులు 12మందిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను కళాకారులకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.

## బిసి రిజర్వేషన్‌లను పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

-బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసుసురేశ్

**చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:**

బీసీ రిజర్వేషన్‌లను 42శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసుసురేశ్ అన్నారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సమితి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నీటిపారుదల శాఖ నుంచి వేణుగోపాల్, పంచాయితీరాజ్ శాఖ నుంచి శ్రీనివాస్, భాస్కర్, రమేశ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. దాసు సురేశ్ మాట్లాడుతూ కులగణన లేకుండా స్థానిక సంస్థలను ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి బీసీల వ్యతిరేకత తప్పదని హెచ్చరించింది. రిజర్వేషన్‌ల పెంపుకోసం బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా తమ గళాన్ని విప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామన్న హామీతోనే బీసీలు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతును అందించామన్నారు. బీసీ కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లలో మృగ్యమైన బీసీ నాయకత్వాన్ని పునరుద్ధరించుకోవడానికే బీసీలు కాంగ్రెస్ పక్షాన చేరారన్నారు. బీసీ రాజ్యాధికార సమితి ఎపి విభాగం అధ్యక్షుడు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఎపిలో కూడా సమితి ఆధ్వర్యంలో బీసీలను ఐక్యం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలి



డాక్టర్ లక్ష్మణ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న లష్కర్ జిల్లా సాధన కమిటి సభ్యులు

**సికింద్రాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** లష్కర్ జిల్లా ఏర్పాటులో తమవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ హామి ఇచ్చారని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం లష్కర్ జిల్లా సాధన కమిటీ సభ్యులు లక్ష్మణ్‌కు జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ లష్కర్ జిల్లా ఏర్పాటు విషయంలో పార్టీతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని లక్ష్మణ్ తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, బాబురావు, సునిల్, జగ్గయ్య, జగదీష్, కృష్ణ, రవీందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెన్షన్ వైర్ల సమస్య పరిష్కారానికి కృషి

-జిడి అమర్ నాథ్‌గౌడ్



ప్రమాదకరంగా ఇండ్లపై హైటెన్షన్ వైర్లు

**తార్నాక, జూన్ 18 ప్రభాతవార్త :** తార్నాక స్ట్రీట్ నెం.11లో ఇండ్లపై హైటెన్షన్ వైర్ల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్‌నాథ్ గౌడ్ పేర్కొన్నారు. సమస్యను తెలుసుకునేందుకు మంగళవారం తార్నాక ఏఈ నారాయణతో కలిసి సమస్యను స్థానికుల నుంచి తెలుసుకునేందుకు కాలనీకి వెళ్లారు. సమస్యను తెలుసుకున్న తరువాత ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇండ్లపై 33కెవి విద్యుత్ లైన్లు వెల్లడంతో ఎన్నోకుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ షాక్‌తో వర్షాకాలంలో విలువైన ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వైర్లు కాలీబుడిద అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గతంలో కూడా విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. మరో సారి కూడా మంత్రి దగ్గరకు వెళ్లిపరిష్కరించేవిదంగా చూస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, స్థానికులు రమేష్, శ్రీనివాస్, దుర్గయ్య, పద్మారావు, జగన్, అనురాధ, అర్చన, సుమిత్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

**వంగాల బాలరాజ్‌గౌడ్‌కు 'మహానంది అవార్డు ప్రదానం**



పురస్కారాన్ని అందుకుంటున్న వంగాల బాలరాజ్‌గౌడ్

**చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** ఆదర్శవాణి ప్రధాన సంపాదకులు, గౌడ సంఘాల జేఏసీ నాయకులు వంగాల బాలరాజ్‌గౌడ్‌కు 'మహానంది' అవార్డుతో సత్కరించి అభినందించే కార్యక్రమం జరిగింది. తెలంగాణ మ్యారేజ్ బ్యూరోల జేఏసీ విదేశీ వివాహ సంబంధాలను అత్యధికంగా సెటిల్ చేస్తూ ముందుకు సాగుతున్నందుకుగాను ఈ అవార్డును నిర్వాహకులు బుర్రా శ్రీనివాస్‌గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, పల్లె లక్ష్మణ్‌గౌడ్, సి.ప్రభాకర్‌గౌడ్, నిమ్స్ పద్మజ, జేఏసీ ధర్మేందర్‌లు అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ విజయ, గడ్డమీది అనురాధాగౌడ్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను వంగాల బాలరాజ్‌గౌడ్ వెల్లడించారు.

## ఆత్మరక్షణకు కరాటే గొప్ప సాధనంగా నిలుస్తుంది : వినయకుమార్



శిక్షణ పొందిన వారికి బహుమతులు అందిస్తున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** నేటి తరం యువతతో పాటు ఆడపిల్లలకు ఆత్మరక్షణకు కరాటే వంటివి ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ అన్నారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్ టిఆర్టీ గ్రౌండ్స్‌లో రుద్రమదేవి షోటోకాన్ కరాటే సెల్ఫ్‌డిఫెన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎ.వినయకుమర్ హాజరై ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన వారికి సర్టిఫికేట్లు, బహుమతులు అందించారు. ధైర్యసాహసాలతో ఇటువంటి కరాటే, కుంఫూ వంటి ఎన్నో విద్యను ఆత్మరక్షణకు ఎంతో దోహదపడ్తాయన్నారు. ఇందకు ఆడపిల్లల తల్లిదండ్రులు ఇటువంటి శిక్షణ పొందడానికి ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. ఇందుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన మాస్టర్ నారాయణను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌కెడిఎ ఇండియా చీఫ్ ఎగ్జామినర్ క్యోషి, డాక్టర్ రవి, ఫౌండేషన్ షిమాన్ ఎన్.లక్ష్మి, బసవరాజు, నర్సింగ్, నిజామ్ బాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు 'ఏకాపద్మ స్మారక పురస్కార ప్రదానోత్సవం' సభ**

**చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో 'ఏకాపద్మ స్మారక పురస్కార ప్రదానోత్సవం' సభ బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించబోతున్నట్లు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లంకా వెంకట సుబ్రహ్మణ్యం, భాను వివరించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎం.జగన్మోహన్‌రెడ్డి హాజరై ఈ పురస్కారాన్ని అంకాలజీ నిపుణురాలు డాక్టర్ భుక్యశ్వేతకు ప్రదానం చేస్తారని, ప్రముఖ పారిశ్రామికవేత్త పొత్తూరి పవన్‌కుమార్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధన మూర్తి, నేటినిజం పత్రిక ఎడిటర్ బైసాదేవదాస్, అంకాలజి నిపుణులు డాక్టర్ పిఎస్.దత్తాత్రేయ, సాహితికిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, పద్మ ఆప్టికల్స్ అధినేత్రి ఏకా నాగ రాజు రామ్మోహనరావు, ఏకా వెంకట సంవర్ధని తదితరులు పాల్గొంటారన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు : ట్రాఫిక్ సిఐ వీరేశం

**చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో జైలుశిక్ష తప్పదని చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరేశం అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రండ్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలు, వాహనదారులు, ఆటోడ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తమతో సహకరించాలని కోరారు. మంగళవారం చిక్కడపల్లిలో ఆయన మాట్లాడారు. రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగిన తర్వాత రాత్రి సమయంలో బయటకు వెళ్లాలి అనుకుంటే మద్యం సేవించని వారిని డ్రైవర్‌గా పెట్టుకుని వెళ్లాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్‌లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రైవర్లలో మార్పులు తీసుకువస్తామన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను, రోడ్డు నిబంధనలను పాటించి వాహనాలను, నడుపుతూ సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో నివసించే భీమయ్య అనే వ్యక్తికి డివిజి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ కాలనీలో నివసించే భీమయ్య (53) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, ఆదర్శ్, బాలస్వామి సాగర్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

-బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ డిమాండ్



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న శ్యాంకురుమ, ఎమ్మె మహేందర్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్‌కురుమ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు ఎమ్మె మహేందర్ కురుమ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా శ్యామ్‌కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదనలో కురుమల పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య దగ్గర నుంచి కొనపురి సాంబశివుడు, రాములు అనేకమంది కురుమలు తెలంగాణ కోసం త్యాగం చేసిన ఘనత ఉందన్నారు. రాష్ట్రంలో 12శాతం జనాభా కలిగి ఉన్నాయని ప్రతినియోజకవర్గంలో గెలుపోటముల్లో ప్రభావితం చేస్తున్నామన్నారు. తమ సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అత్యధిక మెజార్టీతో గెలిచి కాంగ్రెస్‌పార్టీకి తగిన గుర్తింపు తెచ్చారని కావున ఐలయ్యమంత్రిపదవి ఇచ్చి కురుమ సామాజికవర్గానికి ప్రాధన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు దొడ్డి శ్రీనాథ్ కురుమ, రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, కెవైసిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుండే కృష్ణ కురుమ, ఓమూ మహేష్, సరికొండ రమేష్, రాజు, కొడకల్ల శ్రీనివాస్, బండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజి పనులు పరిశీలించిన కమిషనర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజి పనులు పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త :**

వర్షాకాలంలో వచ్చే వరదల వలన భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్‌లో జామ్ అవ్వకుండా ఉండేందుకు పకడ్బంధీ చర్యలు తీసుకుంటునామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, పీరంచెరువు జెఎన్ఎన్ఆర్‌యుఎం ప్రాంతాలలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సిబ్బందితో కలిసి కమిషనర్ పర్యటించారు. మ్యాన్‌హోల్స్‌లలో పూరుకుపోయిన మట్టి, చెత్తను తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిస్తే రోడ్లపై ఎక్కడా కూడా వరద నీరు నిలువకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. వరదలు వచ్చినప్పుడు నీరు వెళ్లేందుకు మ్యాన్ హోల్స్ తెరువాల్సి వస్తే అక్కడే ఓ కార్మికుడు ఉండాలని, నీరు వెళ్లాకు దాన్ని మూసి వేసిన తరువాతనే ఇతర పనులకు వెళ్లాలని సూచించారు. వరదల సమయంలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్స్ కారణంగానే పలువురు ప్రాణాలు కోల్పోయరని, అలాంటి సంఘటనలు మన కార్పోరేషన్‌లో జరుగకుండా ఉండాలంటే వచ్చే మూడున్నర నెలల పాటు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కమీషనర్ శరత్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు జగన్, సభ్యులు కాళిదాసు, సంతోష్, పోచయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురు మైనర్ల అరెస్టు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి శంకర్, చిత్రంలో సిఐ చంద్రశేఖర్ తదితరులు

**సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు గంజాయి, వైట్నర్‌లకు బానిసలై దారి దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు మైనర్లను నారాయణగూడ పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరు గ్యాంగ్ రేప్ కేసులో జైలు శిక్ష కూడా అనుభవించారు. మంగళవారం నారాయణగూడ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుల్తాన్‌బజార్ ఎసిపి శంకర్, నారాయణగూడ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ తెల్లవారు జామున హిమాయత్ నగర్‌లోని బర్గర్ కేఫ్‌లో పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్న దినేష్‌రెడ్డి హాస్టల్‌కు వెళుతున్న సమయంలో సిటి కేఫ్ హోటల్ వద్ద హోండా డియో వాహనంపై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు అతన్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి బెదిరించారని తెలిపారు. బాధితుడు తన వద్ద డబ్బులు లేవని సమాధానం చెప్పారని, దీంతో వారు మొబైల్ ఫోన్ ఇవ్వమని అడిగారని అతని ఫోన్ ఇవ్వడానికి నిరాకరించడంతో ఆ ముగ్గురు అతనిపై దాడి చేసి, కత్తితో బెదిరించి ఫోన్ గుంజుకుని పారిపోయారని చెప్పారు. బాధితుడు దినేష్‌రెడ్డి నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్త ప్రారంభించారని, దర్యాప్తులో భాగంగా వాహనాల తనిఖీలో ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని వారు చెప్పారు. ముగ్గురు దారి దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించుకుని వారిని జువైనల్ హోంకు తరలించారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువకులను నిరంతరం గమనించాలని, వారి రోజు వారి కార్యకలాపాలను గమనిస్తుండాలని ఎసిపి, సిఐ సూచించారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

**కొంపల్లి, జూన్ 18, ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందులతో ఇంటి రెంట్ కట్టలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకవరం, రాజమండ్రి, తూర్పు గోదావరికి చెందిన దాసరి వరప్రసాద్ (45) రియల్ ఎస్టేట్‌గా వర్క్ చేస్తూ, భార్య దాసరి శైలజ, కుమారుడితో కలిసి బాచుపల్లి వసంతనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 15వ తేదీ ఉదయం వరప్రసాద్ తన భార్య శైలజను పోచారంలో ఉన్న శైలజ తల్లి ఇంటికి పంపించేదుకు మెట్రో ట్రైన్ ఎక్కించాడు. అదే రోజు సాయంత్రం కొడుకుతో కలిసి వరప్రసాద్ పోచారం వెళ్లారు. మరుసటి రోజు అనగా 16వ తేదీన వరప్రసాద్ తిరిగి తన ఇంటికి వచ్చాడు. కాగా ఆర్థిక ఇబ్బందులతో గత 3-4 నెలల నుండి ఇంటి అద్దె చెల్లించకపోవడంతో.. ఆ ఇంటి ఓనర్ తల్లి చాలా సార్లు నీచంగా తిట్టేది. దీంతో వరప్రసాద్ మానసింగా కుంగిపోయి ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఇంట్లో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శైలజ ఎన్ని సార్లు ఫోన్ చేసిన రిసీవ్ చేయకపోవడంతో అనుమానంతో ఇంటికి వచ్చి చూసేసరికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్, జూన్ 18 ప్రభాతవార్త**

తన స్వగ్రామంలో అన్నదమ్ముల మధ్య భూతగాదాలతో సతమతమై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ పద్మా నగర్ రింగ్‌రోడ్డు సమీపంలో నివసించే ఎరుకల లక్ష్మణ్(34) బారర్య, ముగ్గురు పిల్లలతో కలిసివుంటూ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడి స్వగ్రామం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కొల్లుట్ల గ్రామానికి వెళ్లివస్తానని చెప్పిఈనెల 17న సోమవారం ఇంటినుండి వెళ్లాడు. గ్రామానికి వచ్చాడా లేదా అని లక్ష్మన్ బార్య ఎరుకల నాగమణి తన అత్తకు ఫోన్‌చేయగా గ్రామానికి రాలేదని తెలిపింది. మంగళ వారం జీడిమెట్ల పోలీసుల నుండి ఫోన్‌వచ్చిందని గురుతెలియని వ్యక్తి కుత్బుల్లాపూర్ గ్రామనకి సమీపంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తించాలని చెప్పారు. వెంటనే నాగమణి వెళ్లిచూడగా చెట్టుకు ఉరివేసుకుని లక్ష్మిన్ మరణించి కనిపించాడు. పోలీసులు ఈవిషయంలో పూర్తి విచారణ చేసి విజనిజాలు తెల్చాలని ఆమె విజ్ఞప్తిచేశారు. ఈమేరకు జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయుడు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేత్తున్నారు.

## కెపిహెచ్‌బి కాలనీలో ఝాన్సీ లక్ష్మీభాయి వర్ధంతి



ఝాన్సీ లక్ష్మీభాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త**

ఝాన్సీ లక్ష్మీభాయి 166వ వర్ధంతిని పురస్కరించుకుని కెపిహెచ్‌బికాలనీ 5వ ఫేస్‌లో జనసేన పార్టీ ఆఫీస్‌లో మంగళవారం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఝాన్సీ లక్ష్మీభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీభాయి స్పూర్తితో మహిళలు రాజకీయాల్లోకి రావాలనీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOTHE ESTHERIA W/o. Late JOGU BHASKAR, R/o.H.No.10-3-162/138 FF, Dr. Ambedkar Nagar, East Marredpally, Sec'bad, T.S. changed my name as JOGU SHANTHI.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
మెయిల్: sew.ghmc@gmail.com, సెల్ నం: 7331186858
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.01/EE/SLPZ/GHMC/2024-25, తేది: 18.06.2024, పని పేరు: GHMC, SLPZ, సర్కిల్-21లో CC రోడ్ వేయుట, (1 ఐటమ్), అంచనా మొత్తం/ECV: (రూ.లక్షలలో): 57.00 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 19.06.2024న మ.1.00 గం.లు, 26.06.2024న మ.1.30 గం.లు, అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: SE, SLPZ, GHMC, సెల్ నెం: 7331186858. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC
DIPR.No.808-PP/CL/Advt/1/2024-25, తేది: 18.06.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
నిట్ నెం & తేది: 04/DB/EE/కుత్బుల్లాపూర్ సర్కిల్/GHMC/2024-25, తేది: 18.06.2024, పని పేరు: (ప్రత్యేక అభివృద్ధి నిధి) (SDF) క్రింద CC రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్మశానవాటిక నిర్మాణం, నాలా వేయడం వగైరాలు, అంచనా మొత్తం లక్షల రూ.లలో: 184.00 లక్షలు, ప్రారంభ తేదీ, సమయం: 20.06.2024 మ.3.00 గం, బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 27.06.2024 మ.3.00 గం. EE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్ నం: 9701365503, హెడ్ డ్రాఫ్ట్స్‌మన్: సెల్ నం: 7331186855. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, GHMC
DIPR.No.803-PP/CL/Advt/1/2024-25, తేది: 18.06.2024

## జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారుల పని తీరుపై ఆగ్రహం : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూన్ 18 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శాతవాహన కాలనీ, విజయపురి కాలనీ ఫేస్ 1 సాయిబాబా గుడి వద్ద డ్రైనేజ్ పైప్‌లైన్, రోడ్డు మరమ్మతులు చేయడం లేదని దీంతో కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కాలనీవాసులు సమాచారం అందజేసారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే సంబంధిత జిహెచ్ఎంసి ఇ.ఇ అశోక్‌రెడ్డి, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిహెచ్ఎంసి ఇ.ఇ రమేష్‌బాబు, డిజిఎం రాజగోపాల్, ఎస్.ఇ నరేందర్ తేజ, వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెలలతో కలిసి రోడ్డు, డ్రైనేజ్ పైప్ లైన్‌లను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే రోడ్డు వేయాలని, అదే విధంగా కాలనీలో పర్యటించి చెత్త చెదారాలను పరిశుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సంబంధిత అధికారులు కార్పొరేటర్ ఆదేశాలతో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సాయిరాం, విష్ణువర్ధన్‌రావు, సాంబశివరావు, బిజెవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి, నాయకులు విజయ్, ఎస్ఎస్ హాజీముద్దీన్, జవాన్ రామ్‌చందర్, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సూపర్‌వైజర్ జయసింహ, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల చెర నుండి భూదాన్ భూమిని కాపాడాలి : సిపిఐ నాయకులు



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త :** సిపిఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, సహాయకార్యదర్శి బోయపల్లి రాములుగౌడ్, కందుల సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్‌నగర్ మండల తాసిల్దార్‌ని కలిసి కర్మాన్‌ఘాట్‌లోని 57 సర్వే నెంబర్‌లో ఉన్న భూదాన్‌భూమిని కబ్జాదారుల చెరనుండి కాపాడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాతరాజు నరసింహ మాట్లాడుతూ భూముల ధరలు పెరగడంతో భూకబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూములను, భూదాన్ భూములను కబ్జాలు చేస్తూ ఎదురు ప్రశ్నించిన వారిపైన దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కబ్జాకు సంబంధించి అధికారులు విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే ఏ విధంగానైతే అధికారులు స్పందిస్తారో అదేవిధంగా ఇలాంటి కబ్జాదారుల పైన కూడా స్పందించాలని కోరారు. కబ్జా అవుతున్న భూమిని ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.

## సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని వినతి : సుజాతనాయక్




నిధులు కేటాయించాలని జడ్సీకి వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ సుజాత

**వనస్థలిపురం, జూన్ 18 ప్రభాతవార్త:** హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ ఆఫీసర్ పంకజను కోరినట్లు కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ తెలిపారు. మంగళవారం జోనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. శ్రీ రమణ కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, వరద నీటి కాలువల పనులకు సిఎం రేవంత్ రెడ్డి చొరవతో నిధులు మంజూరయ్యాయని వాటిని త్వరగా పూర్తి చేసేందుకు సూచనలు చేయాలని, ముఖ్యంగా ఏపీ ఎస్ఇబి కాలనీలోకి వరద రాకుండా పనులను త్వరగా ప్రారంభమయ్యే చూడాలని కోరారు. అదేవిధంగా వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్‌వరకు వర్షపు నీటి కాలువ త్వరితగతిన ప్రారంభించే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్, సూపరిండింగ్ ఇంజనీర్ అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## సైదాబాద్ డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ కొత్తకాపు అరుణ



వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలిస్తున్న కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. బి బ్లాక్స్‌లోని పార్కులో నూతనంగా వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని పార్కులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. యాంత్రిక మయంగా మారిన నగర జీవనంలో పార్కులు మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకన్న, ఇందూరి లత తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కాలనీలు జలమయం కాకుండా పూడికతీత పనులు : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



పూడిక తీతల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, అధికారులు

**మల్కాజిగిరి, జూన్ 18 ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డినగర్‌లో వర్షానికి జలమయమైంది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వర్షానికి డ్రేనేజి ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కోరారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్, అధికారులు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వెంటనే జిహెచ్ఎంసి సిబ్బందిని పిలిపించి నాలాలలో పూడిక తీత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, కాలనీవాసులు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ కుమార్, శాస్త్రి, సునీల్, సురేందర్, కృష్ణరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి సామ నర్సింహాగౌడ్ !

### తీగలతో భేటీ.. త్వరలో కండువా వేసుకోనున్నట్లు వెల్లడి



తీగలను కలిసిన బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ సామ నర్సింహాగౌడ్

**సరూర్‌నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపాలిటీ ప్రప్రథమ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర మేయర్స్ అండ్ మున్సిపల్ ఛైర్మన్స్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు సామ నర్సింహాగౌడ్ అతి త్వరలో కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన చాలాకాలం నుండి ఆ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఆయన స్వయంకృషితో కింది స్థాయి నుండి వృద్ధిలోకి వచ్చి 2014వ సంవత్సరంలో ఏకంగా బడంగ్‌పేట్ నగరపంచాయతీ/మున్సిపాలిటీకి మొట్టమొదటి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అప్పట్లో కాంగ్రెస్ నుండి అల్మాస్‌గూడ వార్డు కౌన్సిలర్‌గా గెలిచి అదే పార్టీకి చెందిన మెజార్టీ కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఛైర్మన్ పీఠాన్ని అధిరోహించిన ఆయన కొన్నాళ్ళ తర్వాత అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రోత్సాహంతో ఆ పార్టీలో చేరారు. దీంతో కక్ష కట్టిన ఆ నాటి కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆయన పదవీ కాలం పూర్తిగా ముగియక ముందే ఆయ నను అవిశ్వాసం ద్వారా పదవీచ్యుతుడిని చేశారు. ఆ తర్వాత బడంగ్‌పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన తర్వాత నర్సింహాగౌడ్‌కు పోటీ చేసే అవకాశం రాలేదు. ఆయనను మున్సిపల్ ఛైర్మన్‌గా దింపిన వారే టిఆర్ ఎస్‌లో చేరినా ఆయనకు ఆదరణ కరువైంది. దీంతో ఆయన చాలా కాలం నుండి స్థబ్ధుగా ఉంటున్నారు.

**కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం.. తీగలతో భేటీ...** అయితే ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్న సామ నర్సింహాగౌడ్ మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డిని కలిశారు. మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి తాను కాంగ్రెస్‌లో చేరదలచుకున్నట్లు వెల్లడించారు. బిఆర్ఎస్‌లో తనకు గుర్తింపు కరువైందనీ.. మాజీ ఛైర్మన్ అయిన తనను అసలు గుర్తించడమే లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో అదే విధంగా తనకు ఆదరణ లభిస్తుందనే విశ్వాసంతో తాను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తీగల నాయకత్వంలో అతి త్వరలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు సామ నర్సింహాగౌడ్ వెల్లడించారు.

## సదుపాయాలను కల్పించి సమస్యలు లేకుండా చూస్తాం : కౌన్సిలర్ విద్యావతి



తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ విద్యావతి

**హయత్‌నగర్, జూన్ 18 ప్రభాతవార్త :** వార్డుపరిధిలోని అన్ని కాలనీలకు పైప్‌లైన్ వేయించి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వవార్డు కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. వార్డు పరిధిలోని మైత్రి కాలనీలో మంగళవారం ఆమె తాగునీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలోని కాలనీల్లో సమస్యలను తెలుసుకుని వాటిని దశలవారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ముందుగా తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తి చేసి అనంతరం సీసీరోడ్లు వేయిస్తున్నామని వివరించారు. ఈక్రమంలో సమస్యల తీవ్రతను బట్టి ఆయా కాలనీలకు నిధులను కేటాయిస్తూ పనులను కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రమణమూర్తి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుల జనగణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : పాండురంగాచారి

**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో కుల జనగణన అనంతరమే స్థానిక సంస్థల్లో 43% బిసి రిజర్వేషన్ అమలు ద్వారా బిసి, ఎంబిసిలకు వర్గీకరణతో కూడిన బిసి రిజర్వేషన్ అమలు చేయాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగచారి డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపేట వర్కర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వెంకటస్వామిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాయబండి పాండురంగంచారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ద రిజర్వేషన్లు ఉండడం వల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత స్థానానికి రాణించగలుగుతున్నారని వెల్లడించారు. దేశ జనాభాలో దాదాపు 60%ఉన్న బిసి జాతులకు అసెంబ్లీ పార్లమెంట్ లాంటి చట్టసభలకు రాజ్యాంగపర రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్లనే బిసి సమాజం వెనుకబాటుకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి సమాజానికి ఈ బానిసల నుండి మొదటి ప్రమాదం పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు సంకేటి శంకర్, శంకర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, నాగన్న, రవీందర్, ధనంజయ, కుమ్మరి మంజుల, పద్మమ్మ, ముంత జ్యోతి, శ్యాంపల్లి సురేష్, సాగర్, జయలక్ష్మి, శ్రీలత, శ్వేత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం పడితే అడుగు తీసి అడుగు వేయలేం పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు



కాలనీలలో వర్షం నీరు నిలిచిన దృశ్యం

**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** వర్షం పడిందంటే కాలనీలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. భారీ వర్షం కురిసింది అంటే నేరుగా ఇంట్లోకే వరద నీరు వచ్చే పరిస్థితి. కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ హనుమాన్ రోడ్డులో చిన్నపాటి వర్షానికి కాలనీ వర్షపునీటితో నిండు తోందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. చిన్న వర్షం కురిసిందంటే ఇంట్లో నుంచి బయటకు రాని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా ఇతర కాలనీలో నీరు ఇటువైపు వస్తున్నదంతో వర్షాకాలంలో కాలనీలో అడుగు తీసి అడుగువేయాలని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని కాలనీవాసులు అంటున్నారు. వర్షపు నీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వారి పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతిని స్పందించి వర్షపు నీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్నేహపురి శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న పండితులు

**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీలోని శ్రీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈనెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆరు రోజులపాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు దేవాలయం కమిటీ చైర్మన్ ఉండవల్లి వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ అనంతుల యాదగిరి రెడ్డి, స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనంతల సురేందర్ రెడ్డి, మేనేజర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ దాన భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి : ఛాడ వెంకట్‌రెడ్డి




మంత్రిని కలిసిన సీపీఐ నాయకులు

**హయత్‌నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 215 నుంచి 224వరకు గల భూదాన భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని కోరుతూ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఏడాదిన్నర కాలంగా సదరు భూదాన భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని ఆ గుడిసెలను రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించే యత్నం చేస్తున్నారని తెలిపారు. పేదలకు అందులో స్థలాలను కేటాయిస్తూ పట్టాలివ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఈటీనర్సింహ, రవీంద్రాచారి, యాదిరెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**నేరెడ్‌మెట్, జూన్18 ప్రభాతవార్త:** వినాయక డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం వినాయక్‌నగర్‌డివిజన్ పరిధిలోని తారకరామనగర్ బస్తి వాసులు కార్పొరేటర్ నివాసానికి వచ్చి బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సనస్య, నీటి సరఫరాపై ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్‌తో కలిసి సమస్య పరిశీలించారు. వీలైనంత త్వరలో సమస్య తీరుస్తామని చెప్పడంతో బస్తీవాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రంలో బస్తీవాసులు గంగాదర్, నరసమ్మ, నాగార్జున, డివిజన్ అధ్యక్షులు ఓంప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్, సాయి సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైసమ్మ, ఎల్లమ్మలకు బోనాల సమర్పించిన ఉప్పల శ్రీనివాస్‌గుప్త దంపతులు



బోనం సమర్పిస్తున్న ఉప్పల స్వప్నశ్రీనివాస్‌గుప్త దంపతులు

**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** ఎల్లమ్మ, మైసమ్మ తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు అందరూ సుఖసంతోషాలతో వుండాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ, మైసమ్మ, ఉప్పలమ్మ అమ్మ వార్లకు మంగళవారం ఉప్పల స్వప్నశ్రీనివాస్‌గుప్త దంపతులు బోనాలు సమర్పించి, మొక్కులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న, కుమారులు ఉప్పల సాయికిరణ్, ఉప్పల సాయితేజ, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి



మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 18 ప్రభాతవార్త :** మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. ఈసందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డిని ఆయన శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మెట్రో రైలులో 30 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు. మెట్రో స్టేషన్ల కింద రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, స్టేషన్ల వద్ద తగు సదుపాయాలు కల్పించాలని ఆయన విన్నవించారు. మెట్రో రైలు స్టేషన్లకు అనుసంధానంగా ఆర్టీసి బస్సు స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెట్రో రైలు విభాగంలో వివిధ విభాగాల్లో స్థానికులకు ఉద్యోగాలతోపాటు, ఇతర వసతులు ఇవ్వాలని ఆయన సూచించారు. దీనిపై మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### మా భూములు తీసుకొని మాపైనే కేసులు పెట్టారు

## సిఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలి : దావూద్‌ఖాన్‌గూడ భూబాధితులు

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** కొన్ని దశాబ్దాలుగా సాగు చేసిన మా భూములను స్వాధీనం చేసుకోవడమే కాకుండా కోల్పోయిన భూముల కోసం ఆందోళనలు చేసిన తమపైనే అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2కు చెందిన భూబాధిత దళిత కుటుంబాలు కోరుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు దాదాపు వంద రోజులకు పైగా తాము దావూద్‌ఖాన్‌గూడ భూముల వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరసన దీక్షల చేశామని వారు గుర్తు చేశారు. అయితే ఆ క్రమంలో జరిగిన ఆందోళనల నేపథ్యంలో తమలో కొందరిపై అక్రమ కేసులు బనాయించి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిప్పుతున్నారనీ దీంతో తమ కుటుంబాలు తీవ్ర ఆందోళనతో ఉన్నాయని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాల్సింది పోయి తమను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున తమకు న్యాయం జరుగుతుందనే ఆశ తమకు ఉందని వారు తెలిపారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేసి అక్రమ కేసుల నుండి విముక్తులను చేసి మా భూములు మాకే ఇప్పించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.


## డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి చర్యలు : చింతల సురేంద్రనాథ్‌యాదవ్



సమస్యలు తెలుసుకుంటున్న సురేంద్రనాథ్‌యాదవ్


**ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లోని ఇంద్రప్రస్థకాలనీలో చింతల పర్యటించి కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాలనీవాసులు ఆయనను కోరారు. అందుకు స్పందించిన చింతల అతి త్వరలోనే ప్రతిసమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, అప్పారావు, వెంకటేశ్వర్లు, హరిబాబు, వరకుమార్, ప్రేమ్‌బాబు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రవణ్



నీటి సమస్యను పరిశీలించిన జలమండలి అధికారులు, కార్పొరేటర్ శ్రవణ్

**నేరెడ్‌మెట్, జూన్18 ప్రభాతవార్త:** మల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ వురవల్లి శ్రవణ్ పేర్కొన్నారు. మంగళవారం ఓల్డ్ మల్కాజిగిరిలో జలమండలి అధికారులతో కలిసి ఓల్డ్ మల్కాజ్గిరి స్థానికుల ఫిర్యాదు మేరకు మంచి నీటి ప్రెషర్, బోర్ రిపేర్ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. నీటి వేగ సామర్థ్యం పెంచాటా నికి నూతన జంక్షన్స్, పైప్ లైన్స్ వెయ్యాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జలమండలి అధికారులు నవీన్, ప్రణయ్, తేజ స్థానికులు ప్రేమ్, శ్రీధర్ మరియు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సౌభాగ్యపురంకాలనీ శ్రీ వెంకటేశ్వనస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవంలో స్వామివారికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం (ఎల్‌బినగర్, ప్రభాతవార్త)